అంతర్జాతీయ గుర్తింపు పొందిన ఆయుర్వేద డాక్టర్

సర్టిఫికెట్‌ను అందుకున్న డాక్టర్ చైతన్య రమావత్

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 9 : దేశంలో మొట్టమొదటిసారిగా శనివారం నిర్వహించిన 8వ అంతర్జాతీయ ఆయుర్వేద కాంగ్రెస్‌లో కామారెడ్డి జిల్లాకు చెందిన ఆయుర్వేద డాక్టర్ చైతన్య రమావత్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. కాలేయ వ్యాధులకు సంబంధించి ఆమె చేసిన రీసెర్చ్, వైద్యంలో అందించిన సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రాన్ని నిర్వాహకులు అందజేశారు. అంతర్జాతీయ గుర్తింపు పొందడం జిల్లాకు గర్వకారణమని తోటి వైద్యులు ఆమెను అభినందించారు.

పంచాయతీ కార్మికుల కమిటీ ఎన్నిక

రుద్రూర్ (వర్ని), ఫిబ్రవరి 9 : వర్ని మండలంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి జంగం గంగాధర్ అధ్వర్యంలో పంచాయతీ కార్మికుల నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాయిలు, ఉపాధ్యక్షులుగా సాయిచరణ్, సాయవ్వ, ప్రధాన కార్యదర్శిగా లింగయ్య, సహాయ కార్యదర్శులుగా రేఖ, మారయ్య, కోశాధికారిగా రాజు, కార్యవర్గసభ్యులుగా శిరోమణి, గంగారాం, లక్ష్మి, సావిత్రిని ఎన్నుకున్నట్లు సీఐటీయూ జిల్లా నాయకుడు నన్నెసాబ్ తెలిపారు.

పోలీసులకు చిక్కిన దొంగ?

- సీసీ కెమెరాలో నిందితుడి ఆనవాళ్లు రికార్డు

వినాయక్‌నగర్, ఫిబ్రవరి 9 : నగర శివారులోని ఆరో టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో రెండు రోజుల క్రితం చోరీకి పాల్పడిన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని, విచారిస్తున్నట్లు సమాచారం. ఆటోనగర్‌లో నివాసం ఉండే మహ్మద్ ఇలియాస్ శుక్రవారం ఇంటికి తాళం వేసి డ్యూటీకి వెళ్లిన సమయంలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. బీరువాలో ఉంచిన 8 తులాల బంగారునగలతోపాటు సుమారు రూ. 25 వేల నగదు చోరీ జరిగిందని బాధితుడు పోలీసుకు ఫిర్యాదు చేశాడు. ఆరోటౌన్ ఎస్సై వెంకట్‌రావ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నారు. నిందితుడి కోసం గాలింపు చేపట్టిన పోలీసులు.. ఆ కాలనీలో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించారు. అదే ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి చోరీ జరిగిన రోజు రాత్రి ఇలియాస్ ఇంటి ప్రాంతంలో తిరగడాన్ని పోలీసులు గుర్తించారు. దీంతో సదరు అనుమానితుడిని ఆదివారం అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. సదరు నిందితుడు ఈ ఇంట్లోనే చోరీకి పాల్పడ్డాడా లేక ఇతర దొంగతనాలతో సైతం సదరు అనుమానితుడికి సంబంధం ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ చేపడుతున్నట్లు తెలిసింది.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు

పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న కారెగాం జడ్పీహెచ్‌ఎస్ 2004-05 బ్యాచ్ విద్యార్థులు

బడాభీమ్‌గల్ జడ్పీహెచ్‌ఎస్ 2010-11 బ్యాచ్ విద్యార్థులు

వన్నెల్ (బీ) జడ్పీహెచ్‌ఎస్ 2007-08 బ్యాచ్ విద్యార్థులు

పొతంగల్/కోటగిరి/ చందూర్/ ఖలీల్‌వాడి/భీమ్‌గల్/ రెంజల్/బాల్కొండ, ఫిబ్రవరి 9 : జిల్లాలోని పలు పాఠశాలల్లో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలను ఆదివారం నిర్వహించారు. కొన్నేండ్ల తర్వాత ఒకే వేదికపై చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడంతో భావోద్వేగానికి గురయ్యారు. పాఠశాలలో చదువుకున్న రోజులను గుర్తు చేసుకొని, రోజంతా సందడిగా గడిపారు. ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు, కుటుంబ వివరాలను ఒకరినొకరు తెలుసుకున్నారు. కార్యక్రమాలకు వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఆహ్వానించి, ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

పొతంగల్ మండలంలోని కారెగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2004-05 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. అప్పటి ఉపాధ్యాయులు గణేశ్ బాబు, సలీం, తౌషిక్ అహ్మద్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గాబుల మాధవి, శ్రావణ్, రాజు, రసూల్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చందూర్ జడ్పీహెచ్‌ఎస్ 2000-2001 బ్యాచ్ విద్యార్థులు

కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1999-2000 బ్యాచ్ పదోతరగతి కోటగిరి హైస్కూల్‌లో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పలువురు విద్యార్థులు భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. ఉపాధ్యాయులకు పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీరాములు, వెంకట్రావు, శ్యాంగోపాల్, రమేశ్, పార్వతి, ఆశాజ్యోతి, సుహాసిని, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

చందూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 2000-2001 బ్యాచ్ పదోతరగతి విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వ ఉపాధ్యాయులను సన్మానించారు.

మోస్రా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1996-97 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగయ్య, మహేశ్వర్‌రెడ్డి, గంగారెడ్డి, గణేశ్, లక్ష్మణ్, మొగులయ్య, శంకర్‌గౌడ్, వెంకటరెడ్డి, రవీందర్, స్వప్న, సుధాకర్‌రెడ్డి, కవిత, సంగీత తదితరులు పాల్గొన్నారు.

భీమ్‌గల్ మండలంలోని బడాభీమ్‌గల్ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2010-11 బ్యాచ్, రెంజల్ మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల 1999-2000 బ్యాచ్, బాల్కొండ మండలం వన్నెల్ (బీ)లోని జడ్పీ ఉన్నత పాఠశాల 2007-08 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.



కోటగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1999-2000 బ్యాచ్ విద్యార్థులు

మోస్రా జడ్పీహెచ్‌ఎస్ 1996-97 బ్యాచ్ విద్యార్థులు



రెంజల్ జడ్పీహెచ్‌ఎస్ 1999-2000 బ్యాచ్ విద్యార్థులు

ధర్పల్లిలో ట్రాఫిక్ సమస్యలు తప్పేనా ?

- భారీ వాహనాలు సైతం పాతబస్టాండ్ నుంచే..
- ఇరుకురోడ్డుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు
- బైపాస్ రోడ్డు త్వరితగతిన పూర్తిచేయాలని కోరుతున్న ప్రయాణికులు

ధర్పల్లి, ఫిబ్రవరి 9 : మండలకేంద్రంలోని పాతబస్టాండ్ ప్రాంతం అసలే ఇరుకైన రోడ్డు. ఎదురెదురుగా రెండు వాహనాలు వస్తే ప్రయాణికులు వెళ్లలేని పరిస్థితి. ఇలాంటి పరిస్థితుల మధ్య భారీ లోడ్ వాహనాలు సైతం బైపాస్ రోడ్డు ఉన్నప్పటికీ పాత బస్టాండ్ రోడ్డు వెంట వెళ్తుండడంతో స్థానికులు, ప్రయాణికులు ట్రాఫిక్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాత బస్టాండ్ ప్రాంతం రోడ్డుకు ఇరువైపులా షాపులు, వినియోగదారులు, స్థానిక వాహనాలతో ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. ఆర్టీసీ బస్సులు, ఆటోలతో సందడిగా ఉండే ఈ రోడ్డు వద్ద ఎదురెదురుగా వాహనాలు వస్తే పక్క నుంచి మరో వాహనం వెళ్లలేని పరిస్థితి. ఈ సమస్యలను అధిగమించేందుకు గతంలో తెలంగాణ తల్లి చౌరస్తా నుంచి సాయిటీ, సినిమా టాకీస్ మీదుగా భీమ్‌గల్ రోడ్డు కమాన్ వరకు బైపాస్ రోడ్డు నిర్మించినప్పటికీ ఆ రోడ్డు వెంట భారీ వాహనాలను మళ్లించకపోవడంతో భారీ వాహనాలు కూడా పాత బస్టాండ్ మీదుగానే ప్రయాణిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంతవరకు బైపాస్ రోడ్డు బాగాలేకపోవడంతో ఆ రోడ్డు గుండా వాహనాలు నడపడానికి ఇబ్బందికరంగా ఉండేది. కానీ ఈ విషయాన్ని ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంతో మరమ్మతుల కోసం రూ. 30 లక్షల నిధులు సైతం మంజూరు చేయించారు. ప్రస్తుతం మరమ్మతు పనులు జోరుగా సాగుతున్నాయి. మరమ్మతు పనులతోపాటు పూర్తిస్థాయిలో బైపాస్ రోడ్డు విస్తరణ, నూతన తారు రోడ్డు నిర్మాణం కోసం రూ. 2 కోట్ల నిధులు మంజూరుకాగా టెండర్ దశలో ఉన్నాయి. ఈ పనులను త్వరగా చేపడితే ట్రాఫిక్ సమస్య తీరనున్నది. ఆదివారం ధర్పల్లి అంగడీ కావడంతో సంతకు వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉండడం, ఇరుకు రోడ్డులో ప్రయాణం నరకప్రాయంగా మారుతున్నది. బైపాస్ రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తిచేయాలని, భారీ లోడ్‌తో వస్తున్న వాహనాలను బైపాస్ రోడ్డు గుండా మళ్లించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పాత బస్టాండ్ వద్ద ఇరుకు రోడ్డులో వెళ్తున్న రెండు బస్సులు

ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల తనిఖీ

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా ఇంటర్ విద్యాధికారి

ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 9 : జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో రెండో స్పెల్ ప్రాక్టికల్ పరీక్షలు కొనసాగుతున్నాయి. పలు పరీక్షా కేంద్రాలను జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ ఆదివారం తనిఖీ చేశారు. నవీపేట్ మోడల్ జూనియర్ కళాశాల, నవోదయ జూనియర్ కళాశాల, మాక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, రెంజల్ మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలను ఆయన తనిఖీ చేశారు. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజీయొద్దీన్ అస్లాం, కనకమహాలక్ష్మి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలోని మరో 15 కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. ప్రతి పరీక్షాకేంద్రంలో కెమెరాలకు జియో ట్యాగింగ్ పరిశీలించారు. నిబంధనల ప్రకారం ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. కెమెరాల ద్వారా హైదరాబాద్ నుంచి కమిషనర్ పర్యవేక్షణ చేపడుతున్నారని ఆయన తెలిపారు.

అమెరికాలో ఉన్న భారతీయులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి

సిరికొండ, ఫిబ్రవరి 9 : అమెరికాలో ఉన్న భారతీయులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని సీపీఐఎంఎల్ (ప్రజాపంథా) మాస్‌లైన్ మండల నాయకులు డిమాండ్ చేశారు. మండల నాయకుడు ఆర్.రమేశ్ మాట్లాడుతూ.. భారతీయులు అమెరికాలో అక్రమంగా నివసిస్తున్నారనే నెపంతో ట్రంప్ భారతీయుల చేతులకు బేడీలు వేసి, కనీస సౌకర్యాలు లేని ఫ్లైట్‌లో పంపించే దుర్మార్గానికి ఓడిగట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ దీనిని ఖండించకుండా ఒకే వేదిక పంచుకునేలా చర్యలకు ఒడిగడుతున్నారని ఆరోపించారు. మండలకేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ మండల నాయకులు రమేశ్, కిశోర్, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

కందకం కబ్జాలపై అధికారుల నిఘా కరువు

రుద్రూర్‌లో కబ్జాకు గురవుతున్న కందకం స్థలం

రుద్రూర్, ఫిబ్రవరి 9 : మండలకేంద్రంలో కబ్జాలపై అధికారుల నిఘా కరువైందని పలువురు ఆరోపిస్తున్నారు. రుద్రూర్ గ్రామంలో ప్రభుత్వ స్థలానికి చెందిన కందకంలో ఎవరుపడితే వారు పాగా వేస్తున్నారు. కబ్జాదారులను ప్రశ్నించే నాథుడే కరువయ్యాడు. సామాన్యుడు కబ్జా చేస్తే బెదిరించే అధికారులు.. డబ్బులున్న వ్యక్తులు కబ్జా చేస్తే కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎనిమిది సంవత్సరాల నుంచి కందకం జాగాలో డబ్బున్న బడాబాబులు పాగా వేస్తూనే ఉన్నారు. అధికారులు స్పందించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కబ్జాభూములను కాపాడి, నిరుపేదలకు లబ్ధి చేకూర్చాలని, లేకపోతే ప్రభుత్వ కార్యాలయాలకు ఉపయోగించేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వరదకాలువకు నీటివిడుదల పెంపు

మోర్తాడ్, ఫిబ్రవరి 9: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నుంచి వరదకాలువకు నీటి విడుదలను ఆదివారం పెంచారు. కాకతీయ కాలువ జోన్-2 చివరి ఆయకట్టుకు నీరందించేందుకు శనివారం వరదకాలువకు వేయి క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, దానిని ఆదివారం 2500 క్యూసెక్కులకు పెంచారు. ప్రాజెక్ట్ నుంచి కాకతీయకాలువకు 2500, లక్ష్మీకాలువకు 250, అలీసాగర్ ఎత్తిపోతలకు 360, గుత్ప ఎత్తిపోతలకు 225, సరస్వతీ కాలువకు 700 , మిషన్‌భగీరథకు 231 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు (80.5టీఎంసీలు) కాగా ప్రాజెక్ట్‌లో ప్రస్తుతం 1079.70 అడుగులు (44.266టీఎంసీలు) నీటినిల్వ ఉన్నది.

కరెన్సీనోటుపై అంబేద్కర్ ఫొటో ముద్రించాలి

మోర్తాడ్, ఫిబ్రవరి 9: కరెన్సీ నోటుపై అంబేద్కర్ ఫొటోను ముద్రించాలని దళిత సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మల్లూరి రాజారాం అన్నారు. ఆదివారం మోర్తాడ్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ లేకుంటే ఆర్‌బీఐ లేదని, అంతటి మహనీయుడి ఫొటోను నోటుపై ముద్రించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జాంభవ, గంగాధర్, రాజేశ్వర్, రవి, బాబురావుతది తరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



కమ్మర్‌పల్లిలోసీ ఎంఆర్ఎఫ్‌చెక్కునుఅం దజేస్తున్న దృశ్యం

మోర్తాడ్, ఫిబ్రవరి 9: కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో ఆమెడ నరేందర్ అనే వ్యక్తికి ఆదివారం రూ.60వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంకెట రవి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రదీప్, గంగారెడ్డి, నిమ్మ రాజేంద్రప్రసాద్, పాషా తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాలకృష్ణ

బాలకృష్ణ

మోర్తాడ్, ఫిబ్రవరి 9: కమ్మర్‌పల్లి బ్యాడ్మింటన్ అసోసియషన్ అధ్యక్షుడిగా ఆకుల బాలకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కమ్మర్‌పల్లిలో నిర్వహించిన బ్యాడ్మింటన్ అసోసియేషన్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా జోగ గంగాధర్, ప్రధానకార్యదర్శిగా చిలివేరి పవన్‌కుమార్, కోశాధికారిగా సురంగి చంద్రశేఖర్‌నుఎన్నుకున్నారు.

బైక్ చోరీ

ఎడపల్లి, ఫిబ్రవరి 9 : మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో ఓ వ్యక్తికి చెందిన బైక్ ఆదివారం చోరీకి గురైంది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జాన్కంపేట్ గ్రామానికి చెందిన విజయ్ గౌడ్ శనివారం రాత్రి భోజనం చేసి ఆరుబయట ఉన్న బైక్‌కు రోజులానే తాళం వేసి ఇంట్లో నిద్రించాడు. తెల్లవారు జామున లేచి చూసేసరికి బైక్ కనబడలేదు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించకలేదు. పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్టు బాధితుడు తెలిపారు. సదరు వ్యక్తి బైక్ మూడు నెలల క్రితం చోరీ అయి దొరికింది.మ ళ్లీ చోరీకి గురైంది.

శివాజీ విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్సీ కవిత విరాళం

నిజామాబాద్‌లోన గదునుఅం దజేస్తున్న బీఆర్ఎస్‌మ ండలఅధ్యక్షుడున ర్సింగ్‌రావు

నవీపేట, ఫిబ్రవరి 9: మండలంలోని మోకన్‌పల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రూ.1.51 లక్షల విరాళాన్ని అందజేశారు. విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్సీ కవిత పంపించిన నగదును తాజా మాజీ ఎంపీటీసీ బేగరి జనార్దన్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు డాన్ సాయితో కలిసి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వి.నర్సింగ్‌రావు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ కవిత క్యాంప్ ఆఫీస్‌లో గ్రామ శివాజీ కమిటీ సభ్యులు సాయి చరణ్‌గౌడ్, సాయికుమార్, శివకుమార్‌కు అందజేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత మానవతా వాది అని అన్నారు. నవీపేట మండలంతోపాటు జిల్లా వ్యాప్తంగా పేదలకు అండగా నిలిచి తనవంతు సహాయం అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు జనార్దన్, సాయి కుమార్‌గౌడ్ యుజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మట్టిలో కూరుకుపోతున్న వాహనాలు

- ఎక్సైజ్ కేసుల్లో పలు వాహనాలు సీజ్
- వాటికి వేలం వేయడంలో తీవ్ర జాప్యం
- వేలం వేస్తే ప్రభుత్వానికి ఆదాయం

మట్టిలో కూరుకుపోతున్నకా రు

శక్కర్‌నగర్, ఫిబ్రవరి 9: బోధన్ ఎక్సైజ్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలు ఏండ్ల తరబడి కార్యాలయం ఆవరణలో మగ్గడంతో అవి తుప్పుబట్టి పనికిరాకుండా పోతున్నాయి. బోధన్ పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతున్నది. స్థలం లేక సీజ్ చేసిన వాహనాలను ఎక్కడపడితే అక్కడే ఉంచారు. అవి ఎండకు ఎండి, వానకు తడిసి ఎందుకూ పనికిరాకుండా పోతున్నాయి. రన్నింగ్ కండీషన్‌లోనే వాహనాలు పట్టుబడినా, వాటిని సకాలంలో వేలం వేస్తే సరైన ధర వస్తే ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశాలుంటాయి. వీటిని ఏండ్ల పొడవునా కార్యాలయ ఆవరణలోనే ఉంచడంతో అవి పాడై పనికిరాకుండా పోతున్నాయి. అధికారులు వేలం వేసే సమయానికి అవి పాత ఇనుప సామాన్లు వ్యాపారాలు చేసే వారు మాత్రమే కొనుగోలు చేయాల్సి వస్తుంది. ప్రస్తుతం బోధన్ ఎక్సైజ్ కార్యాలయంలో సుమారు 4 ఆటోలు, రెండు కార్లు, సుమారు 50కి పైగా ద్విచక్రవాహనాలు ఉన్నాయి. వీటిని ఇప్పటికైనా వేలం వేస్తే కొంతమేరకైనా ఆదాయం వచ్చే అవకాశాలుంటాయి.

అధికారుల ఆదేశాల మేరకు వేలం వేస్తున్నాం..

బోధన్ ఎక్సైజ్ కార్యాలయంలో సీజ్ చేసిన వాహనాలకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేలం వేస్తున్నాం. ఇటీవలే కొన్ని వాహనాలు వేలం వేశాం. కొన్ని కేసుల్లో ఉన్న వాహనాలకు వేలం వేయడానికి కుదరదు. అయినా, మిగతా వాహనాల వేలానికి సంబంధిత ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేలం వేసేందుకు చర్యలు చేపడతాం.

– పవన్ గౌడ్,ఎక్సై జ్‌శాఖ సీఐ, బోధన్

తుక్కుగా మారుతున్నవా హనాలు

త్వరలో డిజిటల్ లైబ్రరీని ప్రారంభిస్తాం

లైబ్రరీలోని పాత పుస్తకాలనుప రిశీలిస్తున్న గ్రంథాలయస ంస్థ జిల్లా చైర్మన్ అంతిరెడ్డి

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి9: ఆర్మూర్‌లో డిజిటల్ లైబ్రరీని అతి త్వరలో ప్రారంభిస్తామని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అంతిరెడ్డి తెలిపారు. పట్టణంలోని లైబ్రరీని ఆయన ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ పనులు త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పూర్తి కాగానే డిజిటల్ లైబ్రరీని ప్రారంభిస్తామని, పాఠకులతో డిజిటల్ లైబ్రరీ గురించి మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పాఠకులు లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సేవా రంగంలో లయన్స్ ముందుంది

బాల్కొండ, ఫిబ్రవరి 9: గ్రామీణ ప్రాంతాల్లో వివిధ సేవా రంగాల్లో లయన్స్ క్లబ్‌లు ముందున్నాయని అంతర్జాతీయ లయన్స్ క్లబ్ డైరెక్టర్ సూర్యరావు అన్నారు. మండలంలోని కిసాన్‌నగర్‌లో లయన్స్ క్లబ్ సొంత భవనాన్ని ఆయన ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. క్లబ్ సభ్యులు స్వచ్ఛందంగా ప్రజాసేవకు ముందుకు రావాలని కోరారు. గ్రామీణులు క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లయన్స్‌క్లబ్ సభ్యులు జ్ఞానసాగర్‌రెడ్డి, చాకు లింగం, దినేష్ పటేల్, సుధీర్‌బాబు, శ్రీనివాస్‌గుప్తా, జీవన్, వంశీరెడ్డి, కొమ్ముల నర్సయ్య, అంజయ్య, కనకయ్య, ప్రసాద్, పోశెట్టి, భోజరాం పాల్గొన్నారు. అనంతరం దాతలను సన్మానించారు.

పేపర్‌మిల్ గ్రామంలో ట్యాంక్ నుంచి వృథాగా పోతున్న నీరు

తాగునీరు వృథా

రెంజల్, ఫిబ్రవరి 9: మండలంలోని పేపర్‌మిల్ గ్రామంలో తాగునీరు వృథా అవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. గ్రామంలో 10 వేల లీటర్ల సామర్థ్యంగల మినీ ట్యాంకులోకి బోరు మోటరు నుంచి నీటిని గ్రామ పంచాయతీ సిబ్బంది నింపుతారు. ట్యాంకు నిండిన తర్వాత బోరు మోటరును ఆఫ్ చేయకపోవడంతో నీరు వృథాగా పోతున్నది. రోజూ గంటల తరబడి నీరు వృథా అవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

'వీసీల నియామకాల్లో కేంద్రం పెత్తనం వద్దు'

భీమ్‌గల్, ఫిబ్రవరి 9: విశ్వవిద్యాలయాల్లో ఉపకులపతుల నియామకాలు యూజీసీ నిబంధనల ప్రకారం జరగాలని కేంద్రం చర్యలు తీసుకుంటుందోని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దోన్కంటి నర్సయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం గవర్నర్ల ద్వారా యూనివర్సిటీల్లో ఉపకులపతులను నియమించాలని చూస్తున్నదని పేర్కొన్నారు. దీంతో రాష్ట్రాల హక్కులను కాలరాసినట్లవుతుందని తెలిపారు. ఈ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి9: సైబర్ నేరాలపై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించాలని సీపీఐ జిల్లా నాయకుడు ఆరెపల్లి సాయిలు అన్నారు. పట్టణంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ సైబర్ నేరాల సంఖ్య ఇటీవల ఎక్కువైందని, ఎంతో మంది బాధితులు సైబర్ నేరగాళ్ల వలకు చిక్కి ఇబ్బందులు గురవుతున్నారని పేర్కొన్నారు. సైబర్ నేరాల నియంత్రణకు కేంద్రం కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.

లారీ, ఆర్టీసీ బస్సు ఢీ

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి9: పట్టణ శివారులోని శనివారం రాత్రి 11 గంటల సమయంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ కథనం ప్రకారం.. ఎన్‌హెచ్-63పై పెర్కిట్ ప్లై ఓవర్ బ్రిడ్జి వద్ద రాంగ్ రూట్‌లో వచ్చిన లారీ ఆర్టీసీ బస్సును ఢీ కొట్టింది. ఈ ఘటనలో బస్సులోని ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని, కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని ఎస్‌హెచ్‌వో తెలిపారు.

పిల్లల ఎదుగుదలకు తల్లిదండ్రుల పాత్ర కీలకం

విద్యార్థులనుఅభి నందిస్తున్న శ్రీహరి, మోహన్‌రెడ్డి

నవీపేట, ఫిబ్రవరి 9: భవిష్యత్తులో తమ పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే బాల్యం నుంచే తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని మోటివేషనల్ స్పీకర్, పేరెంటింగ్ కోచ్ తిరునగరి శ్రీహరి అభిప్రాయపడ్డారు. ఆదివారం మండల కేంద్రంలో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో మాతా పిత కృతజ్ఞత పూజోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులను తల్లిదండ్రులు కనిపె